
యూనిట్ 3

# 7. సహకారం

**చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి**



★ చిత్రంలోని పిల్లలు ఏం చేస్తున్నారు?

★ కుక్క కాలికి ఎందుకు కట్టు కడుతున్నారు?

★ మీరెప్పుడైనా ఇలా వేటికైనా, ఎవరికైనా సహాయం చేశారా?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina61 61 28-08-2012 13:33:02

అందమైన కుందేలు
ఆటలాడుకుందామని
ఒంటరిగా రాతినెక్కి
గంతులేయబోయింది



ఎగిరి జారి పడిపోయె
కాలేమో విరిగిపోయె
లబలబమని మొత్తుకుంది
కదలలేక ఏడ్చింది

పిచ్చుకమ్మ చూసింది
పిల్లికెళ్లి చెప్పింది
పిల్లిమామ పరిగెత్తి
కొంగమ్మకు చెప్పింది

అందరు పరుగెత్తుకొచ్చి
కుందేలును లేవదీసి
తన ఇంటికి చేర్చిరి
వైద్యుని పిలిపించిరి

డాక్టరు ఎద్దన్న వచ్చి
సిస్టరు చిలుకమ్మ వచ్చి
గాయాలను కడిగేసి
పసరుమందు వేసిరి




కర్రముక్క కట్లు కట్టి
కాలిచుట్టు బట్ట చుట్టి
కంగారుపడకనిరి
కదలకుండ ఉండమనిరి



© SCERT
not to be republished



3rd Telugu FL initial pages fina62 62
28-08-2012 13:33:02



కోడిపిల్ల, కొంగపిల్ల
కాకిపిల్ల, కొంటెకోతి
పలుకరించ వచ్చాయి
పండ్లు తెచ్చి ఇచ్చాయి

కొంటెకోతి ముందుకొచ్చి
కాలు పట్టి లాగిచూసి
కలవరమే వద్దంటూ
కబుర్లెన్నో చెప్పబోయె

పరామర్శ ఏమోగాని
ప్రాణాలే పోయాయని
గిలగిలమని కొట్టుకొని
వలవల కుందేలు ఏడ్చె

ఇరుగు పొరుగు, నేస్తాలను
బంధువులను చూసి చెప్పె
మీరందరు లేకపోతె
నా గతి ఏమగునో కదా !

పులిరాజో, వనరాజో
నన్ను చేయు ఫలహారం
మీ సాయంవల్ల నేను
బతికి బట్టకట్టాను

ఎప్పటికీ మరువనమ్మ
మీ అందరి మమకారం
కష్టసుఖములయందు
కావాలి సహకారం

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina63 63 28-08-2012 13:33:02

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) పాఠంలో ఉన్న బొమ్మ చూడండి. బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.

ఆ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

ఇ) గేయకథను సొంతమాటల్లో చెప్పండి.

ఈ) మీ మిత్రుడికి జ్వరం వస్తే అతన్ని ఎలా పలకరిస్తారు ?

ఉ) మీరు ఆడుకొనేటప్పుడు ఎవరికైనా దెబ్బ తగిలితే ఏం చేస్తారు ?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి - రాయండి.



అ) గేయంలో కింది పదాలను చదవండి. ఇలాంటి ప్రాసపదాలను మరికొన్నిటిని గుర్తించి గీత గీయండి.

పడిపోయె చూసింది

విరిగిపోయె చెప్పింది

ఆ) కింది వాక్యాలకు తగిన గేయపంక్తులను గుర్తించి చదవండి.

1. కుందేలుకు జరిగిన ప్రమాదాన్ని గురించి పిచ్చుక తనవాళ్ళతో చెప్పింది.
2. కుందేలుకు డాక్టరు వైద్యం చేయడం.
3. వచ్చినవాళ్ళు కుందేలును పలకరించడం.
4. చివరికి అందరితో కుందేలు మాట్లాడిన మాటలు.

ఇ) కింది వాక్యాలు తారుమారైనాయి. గేయం చదివి సరిచేసి రాయండి.



కదలకుండ ఉండమనిరి

కాలిచుట్టు బట్ట చుట్టి

కంగారుపడకనిరి

కర్రముక్క కట్లు కట్టి

........................

........................

........................

........................



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina64 64 28-08-2012 13:33:02

## III ఆలోచించి రాయండి



అ) గాయపడ్డ కుందేలు దగ్గరికి ఎవరూ రాకపోతే కుందేలుకు ఏం జరిగి ఉండేది ?

ఆ) కుందేలు పడిపోయినప్పుడు మీరు అక్కడే ఉంటే ఎలా సహాయం చేసేవారు ?

ఇ) గేయకథను మీ సొంతమాటల్లో రాయండి.

ఈ) "ఎప్పటికి మరువనమ్మ మీ అందరి మమకారం" అని కుందేలు ఎందుకన్నది?

ఉ) "కష్టసుఖాల యందు కావాలి సహకారం" అని గేయంలో ఉంది కదా? దీనివల్ల మీరేమి తెలుసుకున్నారు?

ఊ) ఈ పాఠానికి ఇంకా ఏం పేరు పెట్టవచ్చు? ఎందుకు?

## IV పదజాలం



అ) కింది పదాలను చదవండి. సరైన పదాలతో జతపరచండి. వాక్యంగా రాయండి.



| | | |
|---|---|---|
| 1. | లబలబ | నడిచింది |
| 2. | గిలగిల | రాలింది |
| 3. | వలవల | మొత్తుకుంది |
| 4. | జలజల | ఏడ్చింది |
| 5. | చకచక | కొట్టుకుంది |
| 6. | జరజర | పాకింది |

ఉదా : కుందేలు కాలి నొప్పితో లబలబ మొత్తుకుంది.

ఆ) కిందిపదాలను సరైన అర్థాన్ని ఇచ్చే పదాలతో జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. | పరామర్శ | స్నేహితులు |
| 2. | ఇరుగుపొరుగు | ప్రేమ |
| 3. | నేస్తాలు | పలకరించడం |
| 4. | సహకారం | చుట్టుపక్కలవాళ్ళు |
| 5. | బంధువులు | సహాయం |
| 6. | మమకారం | చుట్టాలు |



© SCERT not to be republished

ఇ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు వచనాలను మార్చి రాయండి.

ఉదా : పిల్లలు ఆట ఆడారు        పిల్లలు ఆటలు ఆడారు

1. చెట్టు మీద పిచ్చుకలు ఉన్నాయి. ........................................
2. రాధిక మొక్క నాటింది. ........................................
3. మామయ్య పండు తెచ్చాడు. ........................................
4. రంగడు సినిమా చూశాడు. ........................................
5. డాక్టరు మందుబిళ్ళ ఇచ్చాడు. ........................................

## V సృజనాత్మకత





అ) గేయానికి సంభాషణలు రాయండి. నాటకీకరణ చేయండి.

ఆ) గేయంలోని జంతువుల మాస్క్ (ముసుగు)లను తయారు చేయండి.

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు





అ) మనకు గాయమైతే బాధపడతాం కదా! మరి జంతువులకు, చెట్లకు గాయాలైతే అవి కూడా బాధపడతాయా? ఆలోచించి చెప్పండి. వాటిపట్ల మన ప్రవర్తన ఎలా ఉండాలో చెప్పండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది కథను చదవండి ( . ) గుర్తును సరైన చోట ఉంచండి.



ఒక అడవిలో ఏనుగు,సింహం, నక్క , కుందేలు మొదలైన జంతువులు ఉన్నాయి ఒకరోజు నక్క కుందేలు కలిసి సింహాన్ని చూడడానికి వచ్చాయి విశేషాలేమిటి అని సింహం అడిగింది “రాజా! మన అడవికి కొత్తగా కొన్ని జంతువులు వచ్చాయి” అని చెప్పాయి



**నేనివి చేయగలనా?**



| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని లయబద్ధంగా పాడగలను. అభినయించగలను. | ఔను / కాదు |
| 2. | గేయకథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | కథకు సంభాషణలు రాసి నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |

**విద్య, డబ్బు ఉన్నవాడికంటే గర్వంలేనివాడు, ఇతరులకు సహాయం చేసేవాడే గొప్పవాడు - విదురుడు**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina66 66    28-08-2012 13:33:02